క్లుప్తంగా

ఎల్లమ్మ నాటిక ప్రదర్శన


నాటిక ప్రదర్శనలో కళాకారులు

తానూరు: మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయ ప్రాగణంలో సోమవారం ఎల్లమ్మ నాటిక ప్రదర్శన నిర్వహించారు. నూతన ఆలయం ప్రారంభోత్సవం సందర్భంగా ఆవరణలో గురువారం వరకు ఎల్లమ్మ నాటిక ప్రదర్శిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపా రు. మంగళవారం సమీప గ్రామాల ప్రజలు హాజరై కార్యక్రమం తిలకించారు.

పోస్టర్ ఆవిష్కరణ

భైంసాటౌన్: హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈనెల 10న నిర్వహించే రాయల సుభాష్ చంద్రబోస్ వర్ధంతిని విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం ఆర్‌అండ్‌బీ విశ్రాంతి భవనంలో వర్ధంతి సభ పోస్టర్ ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మహేందర్, నవీన్, తదితరులు ఉన్నారు.

కుటుంబసభ్యులు మందలించారని ఆత్మహత్య


మధు(ఫైల్)

నిర్మల్‌రూరల్: కుటుంబసభ్యులు మందలించారని మండలంలోని ముజ్గి గ్రామానికి చెందిన పసుపుల మధు(25) అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్నట్లు రూరల్ ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మధు కొన్నేళ్లుగా దుబాయ్‌లో ఉండి ఇటీవల తిరిగి వచ్చాడు. గ్రామంలో మద్యానికి బానిసై ఏయే పని చేయకుండా జులాయిగా తిరిగేవాడు. విసిగిపోయిన కుటుంబసభ్యులు ఏదైనా పని చేసుకోవాలని మధును మందలించారు. దీంతో సోమవారం సాయంత్రం ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. మంగళవారం కుటుంబసభ్యులు వెతుకగా అనంతపేట శివారు గుట్టపై శవమై తేలాడు. కిరోసిన్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తేలిందని.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

సస్యరక్షణతోనే అగ్గితెగులు నివారణ


లక్ష్మణచాందలో పంట పరిశీలిస్తున్న ఏవో

లక్ష్మణచాంద: సస్యరక్షణ చర్యలు చేపడితే అగ్గితెగులును అరికట్టవచ్చని లక్ష్మణచాంద ఏవో ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ప్రస్తుత వాతావరణంలో వరి పంటకు వివిధ రకాల తెగుళ్లు వ్యాపిస్తున్నాయి. నిన్నటివరకు పంటకు సోకిన మొగి పురుగు నివారణకు మందులు పిచికారీ చేయలేక అన్నదాతలు ఆర్థికంగా నష్టపోయారు. సమస్య తీరిందని సంతోషించేలోపే మండలవ్యాప్తంగా వరి పంటకు సోకిన అగ్గితెగులుతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అగ్గితెగులు నివారణకు గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి ప్రవీణ్‌కుమార్, ఏఈవోలు ఉమ, పవిత్ర, సంతోశ్ పర్యటిస్తూ రైతులకు పలు సూచనలు చేస్తున్నారు.

అగ్గితెగులు లక్షణాలు ఇవే..

- తొలిదశలో ఆకులపై నూలు కండె ఆకారంలో మచ్చలు ఏర్పడి క్రమేణా పెద్దవై చివర్లు మొన దేలి ఉంటాయి.
- అనుకూల వాతావరణంలో ఆకుపై మచ్చల అంచులు ఒకదానితో ఒకటి కలిసిపోయి ముదిరిన గోధుమ రంగులోకి మారి ఆకులు ఎండిపోతాయి.
- పిలకదశ నుంచి కాండం కణుపులకు సోకి కణుపులు కుళ్లిపోతాయి.

కారణాలివే..

- నత్రజని యూరియా అధిక మోతాదులో వాడటం.
- రాత్రి ఉష్ణోగ్రతలు 20 డిగ్రీల కన్నా తగ్గినప్పుడు పగటి ఉష్ణోగ్రతలు 20 డిగ్రీల నుంచి 30 డిగ్రీల వరకు ఉన్నప్పుడు.
- గాలిలో తేమ 90 శాతం కన్నా ఎక్కువగా ఉన్నప్పుడు.

నివారణ చర్యలు..

ట్రైసైక్లోజోల్ 0.6 గ్రా.లేదా ఐసోప్రోథాయోలిన్ 1.5 మి.లీ.. లీటర్ నీటికి కలిపి ఉధృతిని బట్టి 10 నుంచి 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పంటపై పిచికారీ చేయాలి.

గూడెంలో పౌర్ణమి జాతర

దండేపల్లి: మండలంలోని గూడెం శ్రీసత్యనారాయణస్వామి ఆలయంలో ఫాల్గుణ పౌర్ణమి జాతరను మంగళవారం ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. సత్యదేవుడిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పలువురు దంపతులు సామూహిక సత్యనారాయణ వ్రతాలు నోముకున్నారు. దీంతో ఆలయం వద్ద సందడి నెలకొంది. మంచిర్యాల ట్రైనీ కలెక్టర్ పూజారి గౌతమి తన తల్లిదండ్రులతో కలిసి సత్యదేవున్ని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆమెకు స్వాగతం పలికారు. అర్చకులు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.


భైంసాలో హోలీ ఆడుతున్న మహిళలు

రంగుల సంబురం

జిల్లావ్యాప్తంగా మంగళవారం రంగుల పండుగ హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణాలు, గ్రామాల్లో ఒకరిపై మరొకరు రంగులు చల్లుకొని ఉల్లాసంగా గడిపారు. సోదరభావం, శాంతి, ఆనందాన్ని పెంపొందించే హోలీ వేడుకల్లో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. నిర్మల్‌లో ఏ వీధి చూసినా చిన్నా,పెద్ద రంగులు పూసుకుంటూ కన్పించారు. ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి హైదరాబాద్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో సిబ్బందితో కలిసి హోలీ ఆడారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని తన నివాసంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కుటుంబసభ్యులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. భైంసాలోని భట్టిగల్లి, కిసాన్‌గల్లి, రాజీవ్‌నగర్, పురాణబజార్, పులేనగర్ కాలనీల్లో మహిళలు, ఎస్ఎస్ కాటన్‌లో రామారావ్ పటేల్ అభిమానులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. ఖానాపూర్ మున్సిపాలిటీలో హిందూ ఉత్సవ సమితి నాయకులు, ఖానాపూర్ సీఐ నారాయణనాయక్, ఎస్సైలు శంకర్, రజనీకాంత్, రాజు, మున్సిపల్ చైర్మన్ రాజేందర్, పేటా సంఘం జిల్లా అధ్యక్షుడు రమేశ్, ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు. కుబీర్ మండలంలోని బెల్గాంతండాలో లెంగీ పద్మా నృత్యాన్ని మహారాష్ట్రలోని కంచలీ, సోనాల బృందం సభ్యులు చేశారు. రాథోడ్ శాంతాబాయి, అనిల్, సీతారాంనాయక్ పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


నిర్మల్‌లో చిన్నారుల సందడి


హైదరాబాద్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో సిబ్బందితో విఠల్‌రెడ్డి


దస్తురాబాద్ మండలం పేర్కపల్లెలో


ఖానాపూర్ మున్సిపాలిటీలో..


లక్ష్మణచాంద మండలం పొట్టపెల్లిలో హోలీ ఆడుతున్న చిన్నారులు


లోకేశ్వరం మండలం పుస్పూర్‌లో వేడుకలు


భైంసాలో అభిమానులతో చిందేస్తున్న బీజేపీ నేత రామారావ్‌పటేల్


తానూరు: బోరిగాంలో రంగులతో యువకులు


కుంటాలలో రంగులు చల్లుకుంటున్న చిన్నారులు


సోన్ మండలం న్యూవెల్మల్‌లో..


కుభీర్: బెల్గాంతండాలో నృత్యం చేస్తున్న గిరిజనులు


కలెక్టర్ వరుణ్‌రెడ్డికి రంగు పూస్తున్న ఎస్పీ ప్రవీణ్‌కుమార్


ఎస్పీ క్యాంపు కార్యాలయంలో పోలీసుల సంబురాలు



నిర్మల్‌రూరల్: జిల్లా కేంద్రంలో టీయూటీఎఫ్ ఉపాధ్యాయుల వేడుక

రైతుబజార్‌లో..

కూరగాయలు	కిలో(రూ.లో)
టమాటా	15
వంకాయ	50
బెండకాయ	40
పచ్చిమిర్చి	60
కాకరకాయ	50
బీరకాయ	70
క్యారెట్	80
గోరుచిక్కుడు	60
కొత్తిమీర	100
అల్లం	50
ఎల్లిగడ్డ	60
ఉల్లిగడ్డ	20
ఆలుగడ్డ	20

- నిర్మల్‌టౌన్

సినిమాలు



తిరుమల : సార్
నారాయణ: బలగం

చెడుపై మంచి విజయానికి ప్రతీక హోలీ


వేడుకల్లో పాల్గొన్న యువత

నిర్మల్‌చైన్‌గేట్: చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా హోలీ పండుగ జరుపుకొంటామని వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు పతికే రాజేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని గాంధీచౌక్‌లో మంగళవారం విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాషాయ జెండా ఆవిష్కరించారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. డీజే పాటలకు స్టెప్పులు వేస్తూ సంబరాలు చేసుకున్నారు. గాంధీచౌక్ నుంచి బుధవార్‌పేట్ మీదుగా నగరేశ్వరవాడ వరకు శోభాయాత్ర కొనసాగింది. విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షుడు దొనగిరి మురళీ, పట్టణ అధ్యక్షుడు ముప్పిడి రవి, రావుల రాంనాథ్, మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

ఖానాపూర్: పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం జరిగే వార్షికోత్సవానికి ఎమ్మెల్యే రేఖానాయక్ హాజరవుతారని ఎమ్మెల్యే పీఆర్‌వో మణికంఠ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం మండలంలోని తర్లపాడ్ గ్రామంలో బీరప్ప ఉత్సవాల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.

జోరుగా ఇసుక దందా

- అడుగంటుతున్న భూగర్భజలాలు
- చోద్యం చూస్తున్న అధికారులు

ఖానాపూర్: మండలంలోని పలు గ్రామాల్లో ఇసుక దందా యథేచ్ఛగా సాగుతోంది. కొందరు అక్రమార్కులు ఎర్వచింతల్, రాజూరా గ్రామాల్లోని వాగులతోపాటు అటవీ ప్రాంతం నుంచి పొక్లెయిన్లతో తవ్వుతూ లారీలు, ట్రాక్టర్లలో ఇసుక తరలిస్తూ అందిన కాడికి దోచుకుంటున్నారు. గోదావరి పరివాహక గ్రామాల్లో దందా జరుగుతున్నా.. స్థానిక అధికారులు చూసీ చూడనట్లు వదిలేస్తున్నారనే ఆరోపణలున్నాయి. అభివృద్ధి పనులు, ఇళ్ల నిర్మాణాల పేరిట తెచ్చిన ఇసుకను ప్రైవేటుగా విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇటీవల అటవీ అధికారులు ఓ లారీని పోలీసు, రెవెన్యూ అధికారులు కొన్ని ట్రాక్టర్లను మాత్రమే పట్టుకున్నారు. దీంతో అధికారులు పట్టించుకోకనే దందా సాగుతుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వేసవిలో భూగర్భ జలాలు అడుగంటకుండా ఉన్నతాధికారులు ఇసుక దందాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.


గోదావరి తీరంలో ఏర్పడిన పెద్ద పెద్ద గుంతలు

అటెన్షన్ ప్లీజ్.. పదేళ్లుగా నిరుపయోగమే..



తానూరు: మండలంలోని బెల్‌తరోడా గ్రామ శివారులో పదేళ్ల కిందట రూ.పదిన్నర లక్షలతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనం నిరుపయోగంగా మారింది. జాతీయ రహదారి పక్కన భవనం ఉందని విద్యార్థులు రాకపోవడంతో పాత భవనంలోనే పాఠశాల నిర్వహిస్తున్నారు. దీంతో ప్రస్తుతం కొత్త భవనం మందుబాబులకు అడ్డాగా మారింది. అధికారులు భవనం వినియోగంలోకి తీసుకురావాలని గ్రామస్తులు కోరతున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి: సుభాశ్, ఇన్‌చార్జి ఎంఈవో, ఫోన్: 94412 39390

పంట అమ్ముకునేందుకు పాట్లు

- శనగ లోడ్‌తో బారులు తీరిన వాహనాలు
- రెండు రోజులుగా పడిగాపులు కాస్తున్న రైతులు



బారులు తీరిన వాహనాలు



శనగ పంట లోడ్ వద్ద రైతులు

తానూరు: ఆరుగాలం కష్టించి పండించిన పంటలను అమ్ముకునేందుకు రైతులు నానా పాట్లు పడుతున్నారు. మండల కేంద్రంలోని డాంగపల్లి వ్యవసాయ గోదాంలో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో శనగ పంట కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. హోలీ పండుగ కావడంతో మంగళవారం కొనుగోళ్లు చేపట్టలేదు. తమ పంటలను బుధవారం అమ్ముకునేందుకు కొందరు రైతులు మంగళవారం ఉదయం నుంచే వాహనాలతో బారులు తీరారు. కొందరు రైతులకు ఈనెల నాలుగో తేదీ టోకెన్లు ఇచ్చినా అధికారులు ఇప్పటికీ పంట తూకం వేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పంట కొనుగోళ్లలో జాప్యం నెలకొనడంతో రెండు రోజుల వరకు కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు తప్పడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం శనగ పంట వాహనాలు భారీ సంఖ్యలో రావడంతో భైంసా-తానూరు రహదారిపై కిలోమీటర్ల మేర క్యూలో నిలిచిపోయాయి. సంబంధిత శాఖ అధికారులు పంట కొనుగోలు కేంద్రాల సంఖ్య పెంచి కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని పలువురు రైతులు కోరతున్నారు.

ఘనంగా బీరప్ప ఉత్సవాలు


ఇంటింటి జోగు కార్యక్రమంలో భక్తులు

ఖానాపూర్: మండలంలోని తర్లపాడ్ గ్రామంలో బీరప్పదేవుని ఉత్సవాలు కొనసాగుతున్నాయి. మంగళవారం ఇంటింటా జోగు కార్యక్రమం నిర్వహించడంతోపాటు రాత్రి బోనాలు సమర్పించారు. కరీంనగర్ జిల్లా బీర్ల పూజారి అమరగొండ భిక్షపతితోపాటు తిరుపతి, బండారి శ్రీనివాస్, బైరి మల్లేశ్ కళాబృందం సభ్యుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పెద్ది నర్సయ్య, పెద్ది బీరయ్య, పెద్ది మల్లేశ్, నర్సయ్య, రమేశ్, బీరయ్య, తదితరులు ఉన్నారు.